1
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
## నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం జనవరి 03, 2025 www.navatelangana.com

### వాహనదారుడిపై టోల్ ప్లాజా కార్మికుల దౌర్జన్యం

నవతెలంగాణ-భిక్కనూర్



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ సిసి రాజశేఖర్ తన సొంత వాహనంలో హైదరాబాద్ వెళుతున్న సమయంలో బ్యాటరీ లోపంతో టోల్ ప్లాజా సమీపంలో నిలిచిపోయింది. కారును పక్కకు పెట్టి మెకానిక్ వద్దకు వెళ్లి వచ్చేసరికి కారుకు సంబంధించిన డోరును ఓపెన్ చేయడమే కాకుండా తమపై సిబ్బంది దాడి చేశారని రాజేశ్వర్ ఆవేదన వ్యక్తం చేస్తు పోలీస్ స్టేషన్‌లో టోల్ ప్లాజా సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

### బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై చర్చించేందుకు
### రేపు రైతులతో ఎమ్మెల్యే సమావేశం

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభించడంలో భాగంగా సాధ్యాసాధ్యాలపై రేపు (శనివారం) ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితో పాటు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు రైతులతో సమావేశం కానున్నారు. పాత ఫ్యాక్టరీని తెరిపించడమా..? లేకుంటే కొత్త ఫ్యాక్టరీని నిర్మించడమా.. చెరుకు పంట సాగుకు రైతులు సిద్ధమా తదితర అంశాలపై రైతులతో మాట్లాడనున్నారు. కావున జిల్లాలోని రైతులు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ సైతం హాజరుకానున్నట్టు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం ప్రారంభించనున్నట్టు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై సమగ్ర నివేదిక సమర్పిస్తాం

- హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్
- జిల్లాలో ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ
- 555 వినతులు, విజ్ఞాపణలు స్వీకరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తామని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి, వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగ జంగాలు, బైండ్ల, చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతం అయ్యేలా, సంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమిషన్‌కు తమ స్థితిగతులను తెలియజేశారు. సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పగా, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించడం సబబు కాదని మరికొందరు కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించారు. బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. అభిప్రా యాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించారు.



బహిరంగ విచారణలో మాట్లాడుతున్న హైకోర్టు రిటైర్డ్ జస్టీస్ షమీమ్ అక్తర్

ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాతో కలిపి 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని, అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు. వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి, అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. కాగా కమిషన్‌కు సుమారు 555 వినతులు వచ్చినట్టు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నిర్మల తెలిపారు.

అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీఎస్‌సీడీఓలు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.




వినతులు స్వీకరిస్తూ..

# కార్డుకు బదులు.. జిరాక్సులు


- మాత శిశుసంరక్షణ కార్డుల సరఫరాలో లోపం..

నవతెలంగాణ-నిజాంసాగర్





ఒరిజినల్ కార్డులు..





అవి లేక జిరాక్సులు అందజేత

మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ఒక వైపు చర్యలు తీసుకుంటున్నా.. మరో వైపు పలు సేవలకు అంతరాయం కలుగుతుంది. మూడేండ్ల పాటు మన్నికగా ఉండాల్సిన మాతా శిశు సంరక్షణ కార్డులు సరఫరా కాకపోవడంతో వాటి స్థానంలో జిరాక్సులు అందజేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒరిజినల్ కార్డులు అట్టముక్కతో ప్లాస్టిక్ కోటెడ్‌తో ఉండటంతో కొన్నేండ్ల పాటు మన్నికగా ఉండేవి. కానీ ప్రస్తుతం జిరాక్సులు ఇస్తుండటంతో అవి నలిగిపోతూ చిరిగిపోతున్నాయి. వివరాల్లోకి వెళ్తే..

గర్భం దాల్చిన మహిళలకు మాతా శిశు సంరక్షణ కార్డులు (ఎంఎసి) అందజేస్తుంటారు. కార్డులో మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం ఎప్పుడెప్పుడు ఏం చెక్ చేస్తారు అనేది డీటెయిల్ గా కార్డులో మెన్షన్ చేస్తారు. గర్భధారణ మహిళలకు ఒకటవ నెల నుండి 9వ నెల వరకు ఏయే టీకాలు ఎప్పుడెప్పుడు ఇచ్చారనేది కూడా అందులో అందులో పొందుపరుస్తారు. గర్భిణి సమయంలో, బాలింత సమయంలో అదే విధంగా పుట్టిన పిల్లల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే వివరాలు కార్డులో ఉంటాయి. తల్లీబిడ్డలకు సంబంధించిన టీకాల వివరాలు అందులో ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా లభించే సేవలపై సమాచారాన్ని ఈ కార్డు అందిస్తుంది.

అంతటి ప్రాధాన్యమున్న ఈ కార్డులు ప్రస్తుతం అందుబాటులో లేకుండా పోయాయి. సరిపడా సరఫరా కాకపోవడంతో కొరత ఏర్పడింది. దీంతో స్థానికంగా ఈ కార్డులను జిరాక్సు తీసి గర్భిణులకు అందజేస్తున్నారు. ఇట్టి విషయంపై నిజాంసాగర్ మెడికల్ ఆఫీసర్ రోహిత్ ని వివరణ కోరగా ప్రస్తుతం కార్డులు రావడంలేదని ఆయన తెలిపారు. కార్డుల కోసం ముందు జాగ్రత్తగా అన్ని గ్రామాలలో ప్రెగ్నెంట్ లేడీస్ ని ఎంతమంది ఉన్నారో అని ఏఎన్ఎం ల ద్వారా సర్వే చేయించి ఆ సంఖ్యను ఉన్నత అధికారులకు పంపిస్తున్నట్టు తెలిపారు. అప్పటివరకు పాత కార్డుని జిరాక్స్ తీసి అందజేస్తున్నట్టుతెలిపారు.

అయితే జిరాక్సు పేపర్ సుమారు రెండేండ్ల పాటు కాపాడటం సాధ్యపడటం లేదు. టెస్టుల కోసం వెళ్లి వస్తున్న క్రమంలో నలిగిపోతూ చినిగిపోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మాతా శిశు సంరక్షణ కార్డులు సరఫరా చేయాలని గర్భిణులు, బాలింతలు కోరుతున్నారు.

### నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- జిల్లా పాలనాధికారికి న్యూ ఇయర్ విషెస్ వెల్లువ




కలెక్టర్‌కు బుక్స్ అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో గురువారం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జిల్లా పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, రెడ్ క్రాస్ సొసైటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బ్రహ్మకుమారీలు తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

**విద్యార్థుల కోసం దుప్పట్లు, నోట్ బుక్కులు అందజేత**

కాగా, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల వారు అందించిన దుప్పట్లు, నోట్ బుక్కులు, ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను స్వీకరించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. పూల బొకేలు, శాలువాలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు, నోట్ బుక్కులు తేవాలని కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు, నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రస్తుత చలికాలం బారి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.



డీఆర్‌డీవో ఆధ్వర్యంలో..



డీఈవో అశోక్

### వైద్యంలో పర్సంటేజీల భాగోతం బయటపెట్టండి

- పీఎంపీలకు, ఆర్ఎంపీలకు ప్రయివేటు ఆస్పత్రుల ఉన్న అవగాహన ఏమిటీ..?
- పర్మిషన్ లేని ప్రైవేట్ ఆస్పత్రులను, ల్యాబ్‌లను, స్కానింగ్ సెంటర్‌లను సీజ్ చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



డీఎంఅండ్‌హెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీపై జిల్లా వైద్యాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. వైద్యం చికిత్సల్లో పర్సంటేజీల బాగోతం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అసలు పీఎంపీలకు, ఆర్ఎంపీలకు ప్రయివేటు ఆస్పత్రుల ఉన్న అవగాహన ఎమిటో తేల్చాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్సల పేరుతో రోగులను దోచుకుంటున్నారని ఆస్పత్రుల్లో జరుగుతున్న బాగోతాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో ప్రశాంత్‌కు, డీఎంఅండ్‌హెచ్‌వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ ఆసు పత్రుల్లో తనిఖీల కోసం ఏర్పాటుచేసిన వైద్యశాఖ బృందాలు ఓవైపు జిల్లా అంతటా జల్లెడ పట్టాయి కానీ నిజామాబాద్ నగరంలో మాత్రం తూతూమంత్రంగా తనిఖీలు చేశారని విమర్శించారు. అసలు ఎన్ని ఆస్పత్రులకు పర్మిషన్‌లు ఉన్నాయి.. వాటిల్లో వైద్యులెవరెవరు పని చేస్తున్నారని, వారిల్లో వైద్యులు, సిబ్బంది ఎంత మంది క్వాలిఫైడ్ వాళ్లు ఉన్నారో ఆకస్మిక తనిఖీలు చేయాలని కోరారు. ల్యాబ్‌లలో వారు వ్యాధి నిర్ధా రణ పరీక్షలకు ఇష్టానుసారంగా డబ్బు లు వసూలు చేస్తున్నట్టు తెలిపారు.

అసలు పీఎంపీలకు, ఆర్ఎంపీల కు ప్రయివేటు ఆస్పత్రులకు మధ్య అవగాహన ఏముందని ప్రశ్నించారు. వాటి పర్సంటేజీల బాగోతాన్ని బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవీఎల్ నారాయణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు కృష్ణ రఫీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో పాటు.. సంక్షేమ పథకాలనూ ప్రచురించాలి

- నవతెలంగాణ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



నవతెలంగాణ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు..





కోర్టు క్యాలెండర్‌లు ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జీ సునీత కుంచాల

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపుతూ అధికారుల దృష్టికి తీసుకొస్తూ వాటిని పరిష్కరింపజేయడంలో నవతెలంగాణ దినపత్రిక కృషి చేస్తుందని అదె ఒరవడి కొనసాగించాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. నవతెలంగాణ నూతన సంవత్సర ఆఫీస్ క్యాలెండర్‌ను, డైరీని గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలను ఎత్తిచూపు తూనే.. మరో వైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సైతం ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచిం చారు. అంతకు ముందు నవ తెలంగాణ దిన పత్రిక పాఠకులకు, సిబ్బం దికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**దినదినాభివృద్ధి చెందాలి : జిల్లా జడ్జీ కుంచాల సునీత**

పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ఆ ఒరవడి నవతెలంగాణ కొనసాగిస్తుం దని జిల్లా జడ్జీ కుంచాల సునీత అన్నారు. నిజామాబాద్ కోర్టు ఆవరణలో గల జిల్లా జడ్జీ ఛాంబర్‌లో నవతెలంగాణ కోర్టు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఉన్నది ఉన్నట్లుగా రాసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన పత్రిక నవతెలంగాణ అని అన్నారు. నవతెలంగాణ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పత్రికలలో కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలకు సమాజంలో జరుగుతున్న ఘటనలపై తెలియజేసే బాధ్యత తమపై ఉందన్నారు.


**కమర్షియల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్త.. తన క్యాంప్ కార్యా లయంలో నవతెలంగాణ కమర్షియల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రిక పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమాల్లో నవతెలంగాణ దినపత్రిక నిజామాబాద్ రీజియన్ మేనేజర్ అనంతుల సురేశ్, డెస్క్ ఇన్‌చార్జి మీస మధు, సబ్ ఎడిటర్ దూడ కృష్ణ, సర్క్యులేషన్ ఇన్‌చార్జి కురుకెల్లి గంగాధర్, డివిజన్ ఇన్‌చార్జిలు కర్రొల్ల గోపి, ఆరె నవీన్, విలేకరులు బి. రాజు, అమండ్ ప్రవీణ్, మహ్మద్ అజ్మత్ పాల్గొన్నారు.





నవతెలంగాణ ఆఫీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్..



కమర్షియల్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

### రెండవ రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె



నినాదాలు చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలు

నవతెలంగాణ-కామారెడ్డి

సివిల్ సప్లై హమాలీ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. కామారెడ్డి జిల్లా ఆర్డిఓ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వివిల్ నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు పి బాలరాజులు హాజరై మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలు గత మూడు సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. గతంలో చర్చల ద్వారా 26 రూపాయల నుండి 29 రూపాయలకు క్వింటాల్ కు పెంచడం జరిగిందనీ, ఆ జీవోను వెంటనే విడుదల చేయాలని, పెంచిన అమలి రేట్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కామారెడ్డి జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని, కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీసపించెను 10000 ఇవ్వాలని, ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికునికి 10 లక్షలు ఇవ్వాలన్నారు. కార్మికుడికి పని భద్రత సౌకర్యం కల్పించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసి కనీస వేతనం ఎగుమతి, దిగుమతి 29 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సంఘీభావంగా ఏఐటీయూసీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరయ్య, గంగరాజు, సంపత్, రాజశేఖర్, భీమయ్య బాజీ, కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, ప్రసాద్, బాలమల్లు, ఎల్లేశం, సాయిలు, పద్మ కార్మికులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన అదనపు ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి



అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.చైతన్యరెడ్డి.. గురువారం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను గురువారం కలెక్టరేట్‌లో కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### జీపీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం ఖాజాపూర్ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా పనిచేస్తున్న శేరే నాగనాథ్(37) కుటుంబ సమస్యలతో బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం గదిలో సీలింగ్ కొక్కానికి ఉరేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ క్రమంలో తాడుతెగడంతో కిందపడి తీవ్ర గాయాలపాలైయ్యాడు. గాయాల కారణంగా తీవ్ర రక్తస్రావం కారణంగా బాధ భరించలేక కేకలు వేయగా స్థానికులు స్పందించి అంబులెన్స్‌లో బోధన్, నుంచి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ఈ ఘటనపై పంచాయతి కార్యదర్శి శైలజను వివరణ కోరగా కారోబారి నాగనాథ్ ఆత్మహత్యయత్నం వాస్తవమేనని తెలిపారు. ఆయన వ్యక్తిగత సమస్యల కారణంగా ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపారు.

నవతెలంగాణ
నిజామాబాద్
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com


## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

కమ్మర్ పల్లి మండలానికి చెందిన ప్రింట్ మీడియాకు చెందిన పాత్రికేయులు గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోల్కం పురుషోత్తం ఆధ్వర్యంలో ఎస్ఐ అనిల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం, ఇటీవల నూతనంగా కమ్మర్పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన పురుషోత్తంను ఎస్ఐ అభినందించి శాలువాతో సత్కరించారు. పాత్రికేయులకు ఎస్ఐ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్, కార్యదర్శి సాజిద్, సహాయ కార్యదర్శి పసుపుల లింగమూర్తి, కోశాధికారి మాసం రాకేష్ గౌడ్, గౌరవ సలహాదారులు శశిధర్, శంకర్, సమాచార ప్రతినిధి అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాను సందర్శించిన తహసీల్దార్


వంటశాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

**నవతెలంగాణ-రెంజల్**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం తహసిల్దార్ శ్రావణ్ కుమార్ సందర్శించారు. గత నెల రోజులుగా సర్వ శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తూ ఉండడంతో విద్యా బోధన ఎలా కొనసాగుతుందని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సిబ్బంది, గౌతమ్ తదితరులు ఉన్నారు.

## నేడు అన్నదాన సత్రం

- స్వామి వారి మొదటి వార్షికోత్సవం

**నవతెలంగాణ-ముప్కాల్**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ముప్కాల్ మొదటి వార్షికోత్సవంను శుక్రవారం శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు సంఘం పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ.. మొదటిరోజు స్వామి వారికి నైవేద్యం సమర్పించి, అభిషేకం చేస్తామన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కావున గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

## క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ టి యు 2025 క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య ఆవిష్కరించారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో ముఖ్యఅతిథిగా పాల్గొని విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ క్యాలెండర్లు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి గంగాధర్, ఎస్ టి యు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బుస్స కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-ముప్కాల్**

మండల పీఆర్టియు టీఎస్ -2025 సంవత్సరం క్యాలెండర్‌ను ముప్కాల్ మండల విద్యాధికారి జక్కుల రవి కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఆయనతో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మొగిలి గంగారాం, ఎంపీవో గౌస్ మొయినొద్దీన్, పీఆర్టియు టీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కొండ్రు నవీన్ లు ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండోజీ నరేందర్, సామ ప్రసాద్, తాడూరి లక్ష్మన్, శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపూరావు, ముప్కాల్ మండల అసోసియేట్ అధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి రాజేష్, ఉపాధ్యాయులు నవీన్, సునీత, నరేష్ గారు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిర్పూర్ విద్యార్థులకు అంతర్జాతీయ కవితా బహుమతులు


విద్యార్థులకు బహుమతులు అందజేత

**నవతెలంగాణ-మోపాల్**

కెనడా దేశం కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా పిల్లల కోసం వెలువడుతున్న మాసపత్రిక "గడుగ్గాయి" ఆధ్వర్యంలో, నిర్వహించిన సంక్రాంతి కవితల పోటీల్లో మండలంలోని సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కవితా బహుమతులు ప్రకటించారని ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన అభినందన సభలో సత్యనారాయణ మాట్లాడుతూ.. కెనడా దేశం కేంద్రంగా ప్రపంచంలోని తెలుగు విద్యార్థులందరికీ కవితా పోటీలను గత నెలలో నిర్వహించారని, దానిలో భాగంగా ఈ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు కవితలు పంపారని వారు తెలిపారు. జనవరి 1న విడుదల చేసిన కవితా బహుమతులు పొందిన విద్యార్థుల జాబితాలో సిర్పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు టి అక్షయ, జె రచన, పి నందిని, తొమ్మిదవ తరగతికి చెందిన ఎం.మాధురి, ఎం. మేఘన, ఏడవ తరగతికి చెందిన డి సుశాంత్ ,ఎన్ చేత్ర ఈ బహుమతులను గెలుచుకున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు కవిత రచన మార్గదర్శనం చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావును అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి నీలేశ్ ,వందన అక్బర్ బాషా ,డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

- ఈనెల 9న చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి
- అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 9న చేపట్టనున్న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో చలో నిజామాబాద్ కలెక్టరేట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, అన్ని రకాల పంటలకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలని, రేషన్ కార్డు లేని వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు భూముల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యిందన్నారు. ఢిల్లీ సరిహద్దు శంభు ప్రాంతంలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ ప్రభుత్వమిచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలన్నారు. ఈనెల 9న తలపెట్టిన చలో నిజామాబాద్ కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతాంగానికి, పేదలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.బాలయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి బి.అశోక్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్య, వైద్య దోపిడీని అరికట్టాలి

- బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్య వైద్య సంస్థల దోపిడిని అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమది ప్రజా ప్రభుత్వమని చెపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ కార్పొరేట్ విద్య, వైద్య దోపిడీని అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య, వైద్య సంస్థలు వేలాది కోట్ల రూపాయల లాభాలను పొందుతూ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. విద్య వైద్య సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి చేపట్టే ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని పేర్కొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లను

# 59 షెడ్యూల్ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలి

**నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్/బాల్కొండ**

ఎస్సీ రిజర్వేషన్లను 59 షెడ్యూల్ కులాలక వారివారి జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలని మాదిగ జేఏసీ నిజామాబాద్ జిల్లా కమిటీ కోరింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు అధ్యయనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్‌కు కలెక్టరేట్‌లో కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1994 నుండి మాదిగలు షెడ్యూల్ కులాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, రాజ్యాంగ ఫలాలను ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందించేందుకు పోరాటం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలందరినీ ఒకే వర్గంగా భావించడం వల్ల వారికి కేటాయించిన 15శాతం రిజర్వేషన్లలో మాదిగ కులంతో పాటు మిగతా 57 కులాలకు తమ న్యాయమైన వాటా దక్కకపోవడంతో 30 సంవత్సరాలుగా మాదిగలు పోరాటం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులం మాదిగ కులం మొత్తం షెడ్యూల్ కులాల జనాభాలో 70శాతం ఉన్నప్పటికి మాదిగలు విద్య, ఉద్యోగ రంగాల్లో అత్యంత వెనుకబడ్డారని అన్నారు. 59 షెడ్యూల్ కులాల మధ్య కూడా విద్య, ఉద్యోగ రంగాల్లో అసమానతలు నెలకొన్నాయని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను 59 షెడ్యూల్ కులాలలో ఒక మాల కులం మాత్రమే అగ్రశ్రేణి ఉద్యోగాలలోను, అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, విద్యారంగంలోనూ అత్యధికంగా వినియోగించుకుంటుందని అన్నారు. అలాగే గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులతో పాటు అన్ని రకాలైన విద్య, ఉద్యోగ అవకాశాల్లో కూడా 70శాతం రిజర్వేషన్లను మాల కులమే వాడుకుంటుందని తెలిపారు. ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం కొనసాగింపు వల్ల మాదిగలతో పాటు ఇతర షెడ్యూల్ కులాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. మాదిగల జనాభాకు తగ్గ 70 శాతం వాటా మాత్రమే కోరుతున్నామని అన్నారు.


ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

ఇంతకాలం కొనసాగిన అసమాన పంపిణి వల్ల ఏర్పడిన అసమానతలు తొలగించేందుకు ఎస్సీ వర్గీకరణ మాత్రమే ఏకైక పరిష్కారం అని నమ్ముతున్నామని తెలిపారు. అందుకు అనుగుణమైన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని కోరారు.

**వర్గీకరణ చేయాలి..**

నిజామాబాద్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వర్గీకరణ చేయాలని కోరుతూ నిజామాబాద్‌కు విచ్చేసిన డాక్టర్ షమీం అక్తర్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా 59కులాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే వర్గీకరణ చేసి, ఈ ఫలాలు 59 కులాలకు అందినప్పుడే ఈ వర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు ఆశీర్వాదం, కే. సంజీవరావు, గుత్తి లింగన్న, కిష్టయ్య, నరసింహులు, గంగాధర్ పాల్గొన్నారు.

**ఎస్సీ రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలి..**

ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామని ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాంపల్లి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జస్టిస్ రామచంద్ర్ రాజు కమిషన్ వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉషా మెహర కమిషన్ కూడా వేశారని తెలిపారు. ఈ రెండు కమిటీలు మాదిగల డిమాండ్‌లో న్యాయం ఉందని వర్గీకరణ చేసుకోవచ్చని వారి నివేదికలో తెలిపారని చెప్పారు. వర్గీకరణ జరిగితేనే ఎస్సీలో ఉన్న 59 కులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం చేయాలని కోరారు. 5నవంబర్ 2004న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, ఈ తీర్పును మాదిగ కులం, ఉపకులాల వారం గౌరవించామని, 01ఆగస్టు 2024 నాడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఎస్సిలోని ఒకే కులం వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో కే.పోశెట్టి, ఎస్, శ్రీనివాస్, మోతే, సాయన్న, కే.గంగాధర్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌కు కిసాన్ నగర్ మోచి సంఘం వినతి..**

బాల్కొండ : నిజామాబాద్ కలెక్టరేట్‌లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ విచారణ నిర్వహించగా కిసాన్ నగర్ మోచి సంఘం తరపున మోచీలను వర్గీకరణలో ఎస్‌సి-బిలో ఉంచాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బాల్కొండ మోచి సంఘం ఉపాధ్యక్షులు వోటారికారి రాజేందర్, సింధు రాజు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పలువురు జర్నలిస్టుల వినతి

బోధన్ : తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీల వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ మాదిగ జర్నలిస్టుల యూనియన్ నాయకులు లింబూరి లక్ష్మణ్, విజయ్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏకసభ్య కమిషన్ సభ్యులు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందించారు. ఎస్సీల వర్గీకరణ లేకపోవడం వల్ల ఎస్సీలలోని 59 ఉప కులాల ప్రజలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎస్సీ ఉపకులాల ప్రజలు రాజ్యాంగ ఫలాలు పొందాలంటే తక్షణమే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని కోరారు.


వినతి పత్రం అందజేస్తున్న నాయకలు

# వరిలో తడి-పొడి సాగుపై అవగాహన

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరిలో తడి-పొడి(ఏడబ్ల్యుడి ఆల్టర్నేట్ వే ట్టింగ్ అండ్ డ్రాయింగ్ పద్ధతి) సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ మాట్లాడుతూ నీటిని ఆదా చేసుకుని ఈ పద్ధతిని రైతులు అలవర్చుకుంటే బాగుంటుందని తెలిపారు. ముఖ్యంగా వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదన్నారు. ఈ సమయంలో తడి పొడి విధానం పాటించాలని దీనివల్ల నీరు వృధా అవ్వకుండా యాసంగిలో చివరి దశకు నీరు పొలానికి అందించవచ్చని అన్నారు. ఈ పద్ధతిలో 30 సెంటీమీటర్లు ఉన్న పివిసి పైపుకు 15 సెంటీమీటర్ల దాకా రెండు సెంటీమీటర్ ఎడంలో రంధ్రాలు చేసుకొని ఒక జల్లెడలాగా తయారు చేసుకోవాలని సూచించారు. దీనిని పొలం గట్టునుండి మీటర్ దూరంలో అమర్చుకొని పీవీసీ పైపులు నీరు 15 సెంటీమీటర్ల కిందకు పడిపోయినప్పుడు నీటిని అందించాలని, దీనిని రైతు గమనించాలని అన్నారు. ఈ పద్ధతిని పాటిస్తే దోమపోటును కూడా


వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

నివారించవచ్చని, తద్వారా అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు ఏడబ్ల్యుడి పైపులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వరిలో తడి-పొడి(ఏడబ్ల్యుడి) సాగు గురించి వరి పొలంలో రైతులకు డెమో ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్యామ్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ చింత శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్, గ్రామ రైతులు సంజీవ్, రమేష్, ఎర్రన్న, లింబన్న, ప్రవీణ్, బుచ్చన్న, సాయన్న గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్మికుల నిరసన

**నవతెలంగాణ-బోధన్ టౌన్**

పౌర సరఫరాల శాఖ హమాలీలకు కుదిరిన ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బోధన్ పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద గురువారం నిరవధిక దీక్ష చేపట్టారు. పెరిగిన రేట్ల ప్రకారం క్వింటాల్ కు 29రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లైరాష్ట్ర కమిషనర్ తో హమాలీలు చర్చలు జరిపినట్లు వివరించారు. చర్చల సందర్భంగా అమలు చేసిన జివో ప్రకారం వేతనాలు విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం క్వింటాలు కు 26రూపాయలు మాత్రమే చెలిస్తున్నారని అన్నారు. ఈ మొత్తాన్ని 29 రూపాయలకు పెంచాలని అన్నారు. అదే విధంగా కార్మికులకు, స్వీపర్లకు పది లక్షలు ఆరోగ్య బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ ఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు గోదాములకు తాళం వేసి ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## పశువులు, గొర్రెలు, కోళ్ల పెంపకానికి రుణ సహాయం


భూమిపూజ చేసిన అధికారులు

**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంగా అనుబంధం పనులకు అనుసంధానం చేయడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ నర్సయ్య, ఎంపీడీవో సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గోనుగుప్పుల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిన నాటు కోళ్ల పెంపకానికి మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొందిన వారికి షెడ్డు నిర్మాణం కోసం ఎంపీడీవో సంతోష్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ జావిద్ ఏపీవో జీ నర్సయ్య, ఐకెపి సీసీ నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ భూముల గుర్తింపు

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని మానిక్ బండారు గ్రామ శివారులో గంద్ర ప్రాజెక్ట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో దేవాదాయ భూములను అధికారులు గురువారం గుర్తించి హద్దులను ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ రాయ్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి సర్వే చేశారు. ఈ వెంచర్ సుమారు 272 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అందులో దేవాదాయ, ప్రభుత్వ, ఇరిగేషన్ కాలువలు సైతం కబ్జాకు గురైనట్లు కలెక్టర్‌కు కార్పొరేటర్ రాయ్ సింగ్ పిర్యాదు చేశారు.

నాలుగు సార్లు సర్వే నిర్వహించి 474 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల 5 గుంటలు పోచమ్మ ఆలయానికి సంబంధించినవి, 503, 499 సర్వే నెంబరులో 0-19, 0-30 గుంటలు రామాలయ ఆలయానికి సంబంధించినవి, 548 సర్వే నెంబరులో 0-29 గుంటలు మహాలక్ష్మి ఆలయానికి సంబంధించినవి, 485 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ ప్లాట్లక సంబంధించినవి గుర్తించి హద్దులను ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ కాలువలు గుర్తించలేదు. పొలాలకు చెరువు నుంచి వెళ్లిన సాగునీరు కాలువలు సైతం కబ్జా అయినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

**అభివృద్ధి నిధులు సైతం వెంచర్‌కు వినియోగం...**

గత ప్రభుత్వ హయాంలో మండలంలోని మానిక్ బండార్, బోర్గం(కే) గ్రామాలు నిజామాబాద్ మున్సిపాలిటీలో కలువడంతో గ్రామాల అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేయటంతో వాటితో పెద్ద వాగుపై వంతెన నిర్మించారు. నిజామాబాద్ నుంచి గంద్ర వెంచర్‌కు వీలుగా రెండు వంతెనలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని స్థానికులు తెలుపుతున్నారు. ప్రభుత్వ డబ్బులు ప్రయివేట్ సంస్థలకు ఉపయోగిచడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే డబ్బులను రికవరీ చేసి గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాయ్ సింగ్, సర్వేయర్ కిషన్ నాయక్, ఆర్ఐ షఫీ, దేవాదాయ శాఖ అధికారి ఇంఛార్జి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రామ్ రవీందర్, అధికారులు కిషోర్, జూనియర్ అసిస్టెంట్లు సుమన్, లక్ష్మణ్, గ్రామస్తులు నీటి సంఘం చైర్మన్ ప్రభు, ఎంపీటీసీ నర్సగౌడ్, నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## కాంతి పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలు



కాంతి పాఠశాలలో న్యూయర్ సంబరాలు

**నవతెలంగాణ ఆర్మూర్**

పట్టణంలో పెర్కిట్ కాంతి హైస్కూల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులందరూ కేక్ కట్ చేసి, ఎంతో ఉత్సాహంతో గురువారం సంబరాలు నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతల కొడుతూ, డాన్సులతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కరస్పాండెంట్ గంగారెడ్డి డైరెక్టర్ శశాంక్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో కొన్ని చేదు జ్ఞాపకాలు, మధురమైన జ్ఞాపకాలు ఉన్నప్పటికీ ప్రతి జ్ఞాపకం విలువైనదే అని అన్నారు. ప్రతి జ్ఞాపకం మనకు ఒక పాఠాన్ని నేర్పిస్తుందని తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తూ అందరిని ముందుకు సాగేలా చూడాలని కోరుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్

**నవతెలంగాణ-ఆర్మూర్**

జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత కుంచాలను గురువారం పట్టణ బార్ అసోసియేషన్ కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షులు పోడేటి శంకర్, జనరల్ సెక్రటరీ దేవర శెట్టి అరుణ్ కుమార్, ట్రెజరర్ తుమ్మ సుకేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
3
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

## ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీడీవో



**నవతెలంగాణ-లింగంపేట్**

మండలంలోని పోల్కం పేట్ గ్రామంలో గురువారం ఇందిరమ్మండ్ల సర్వేను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. తప్పులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి అశ్వక్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక



**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలం కాచాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా చిన్న బాబు ,ఉపాధ్య క్షులు శ్రీశైలం, కోశాధికారి బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్య వర్గంను గ్రామ మున్నూరుకాపు సంఘం సభ్యులు మండల ప్రధానకార్యదర్శి శ్రీధర్ పటేల్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూర్: మహాత్మ జ్యోతిబాపులే పాఠశాలలో వంట సామగ్రిని పరిశీలిస్తున్న ఎమ్మార్వో,



బీసీ వసతి గృహంలో వంటశాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో



మద్నూర్: మోడల్ స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులతో భోజనం చేస్తున్న తహసీల్దార్

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- వసతి గృహాలను, గురుకులాలను సందర్శించిన అధికారులు

**నవతెలంగాణ-విలేకరులబృందం**

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అధికారులు సిబ్బందికి సూచించారు. పలు మండలాల్లోని వసతిగృహాలను, పలు గురుకులాలను అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.

**భిక్కనూర్ :** మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఎమ్మార్వో శివప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాలను, కూరగాయలను నిత్యావసర సరుకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీడీవో**

భిక్కనూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పరిశీలించారు. మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహంలోని రూమ్ ను పరిశీలించి నిత్యవసర వస్తువులపై గడువు తేదీలను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలను వండి అందించాలని సూచించారు. ఎంపీడీవో వెంట బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**మద్నూర్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ ఎండి ముజీబ్ అన్నారు. గురువారం మేనూర్ గ్రామంలో మోడల్ స్కూల్ హాస్టల్‌ను మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి రుచి చూశారు. విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచినందున నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ కేర్ టేకర్‌ను ఆదేశించారు. హాస్టల్ శు భ్రత, విద్యార్థుల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధతో వ్యవహరి ంచాలని తెలిపారు.

**నాణ్యమైన భోజనం అందించాలి**

**దోమకొండ :** దోమ కొండ మండల కేం ద్రంలోని బాలుర వసతి గృహాన్ని , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజ నం వసతులు కల్పించాలని సూచించారు. వసతి గృహము లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ స్వామి, సిబ్బంది ఉన్నారు.



దోమకొండ: బాలుర వసతి గృహంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

## ఎస్సీ మన్నె కులానికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-భిక్కనూర్**

ఎస్సీ మన్నె కులానికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన్నే కుల సంఘం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ సంబంధించిన ఏకసభ్య కమిషన్ సభ్యులు నిజామాబాద్ వచ్చిన సందర్భంగా గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్నె కుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మన్నె కులస్తులు చాలా తక్కువగా ఉన్నారని వారిని గుర్తించి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, అంతరించిపోతున్న మన్నె కులస్తులను ప్రభుత్వ ఆదుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నె కులస్తులు బాలయ్య, నాగభూషణం, మల్లేశం, సాయిలు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ యూనిటీ సభ్యుల సహకారం



ఆర్థిక సాయం చేస్తున్న యూత్ ఫర్ యూనిటీ సభ్యులు

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన గూడెంగారి సిద్ధవ్వ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. నిరుపేద కుటుంబం కారణంగా మృతురాలి కుమార్తె భవిత వివాహ సమయానికి తీసుకునే వీలుగా గ్రామానికి చెందిన యూత్ ఫర్ యూనిటీ సభ్యులు గురువారం బ్యాంకులో 12,280 రూపాయలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను గ్రామస్తుల అభినందించారు.

## ఆర్య క్షత్రియ సంఘం ఎన్నిక

**నవతెలంగాణ-భిక్కనూర్ (రాజంపేట్)**

రాజంపేట్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గురువారం ఆర్య క్షత్రియ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా అధ్యక్షులుగా కమలాకర్ రావు, ఉపాధ్యక్షులు సిద్దయ్య కార్యదర్శి దిలీప్ కుమార్, క్యాషియర్ వీరన్న సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కమలాకర్ రావు తెలిపారు.

## మల్లన్న ఆలయానికి విరాళం అందజేత

**నవతెలంగాణ-మద్నూర్**

సేవాభావంతో ఆదర్శవంతుడిగా నిలుస్తున్న సంతోష్ మేస్త్రి ఆలయాల అభివృద్ధికి అన్న దాన కార్యక్రమాలకు ఏదైనా ఉత్సవాలకు ప్రత్యేకంగా ఆయన సహాయ సహకారాలు అందిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని మల్లన్న ఆలయానికి రూ.21వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో వెంకట్ మహారాజ్ పాంచాల్ గోపాల్ కుమ్మరి గంగన్న తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి విరాళం అందజేత

## ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-లింగంపేట్**

లింగంపేట్ మండలం లోని పోతాయపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా సంద బాలయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో పోతాయిపల్లి ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే పదవి కాలం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు గెరబోయిన కిష్టయ్య, స్పీకర్ పెద్దబోయిన అనిల్, క్యాషియర్ వేల్పుల శీను, సభ్యులుగా బోనగిరి నరసింహులు, వేల్పుల బాలరాజు, పెద్దబోయినా రమేష్, సోనాబోయినా భూమయ్య, వేల్పుల ప్రభాకర్, గైరాబోయినా అంజయ్య, ఆలయ పూజారి తలారి అల్లూరిని ఎన్నుకున్నారు.

# పెంచిన హమాలీ రేట్లను అమలు చేయాలి

**నవతెలంగాణ-పిట్లం**

పెంచిన హమాలీ రేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీల యూనియన్ జిల్లా కోశాధికారి బుర్రెమ్ బాలరాజ్ డిమాండ్ చేశారు. గురువా రం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ హమాలి రేట్ల పెంపుకై గత అక్టోబర్ 2024 లో సివిల్ సప్లై కమిషనర్ తో జరిపిన చర్చలలో భాగంగా ఒక క్వింటాలుకు 26 రూపాయలున్న హమాలీ రేటును 29 రూపాయలకు పెంచుతున్నట్లు అం గీకరించినట్టు తెలిపారు. అలాగనే ప్రతి సంవత్సరం ఇచ్చే టటువంటి రెండు జతల యూనిఫామ్ బట్టలు , కుట్టు కూలీ , దసరా బోనస్ అండ్ స్వీటు రేట్లు పెంచుతూ గత పది నెలల నుండి పెరిగిన కమిషన్ ఇస్తామని సివిల్ సప్లై కమిషనర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అంగీకరించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఒప్పంద ప్రకారం సివిల్ సప్లై అమ లిరేట్లు రెండు సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వ ఒప్పం దం జనవరి 2024 ముగియగా నేటికీ సంవత్సరకాలం కావస్తున్న ప్పటికీ ప్రభుత్వం హమాలీల యొక్క రేట్ల జీవో ఇవ్వకపోవడం బాధాకర మన్నారు. ప్రభుత్వం స్పందించి సివిల్ సప్లై హమాలీల డిమాండ్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు కృష్ణ, బాలయ్య, శ్రీనివాస్ కుమార్ కుమార్, శ్రీను, పిరయ్య, రాజేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్మికులు

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల సాయన్న



వినతి పత్రాన్ని అందజేస్న నాయకులు

**నవతెలంగాణ-తాడ్వాయి**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో ఏకసభ్య కమీషన్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీం అత్తర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల సాయన్న మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ వల్ల తెలంగాణ రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, రాజకీయ, సామాజిక సంక్షేమ రంగాల్లో మాదిగ కులానికి తీవ్రఅన్యాయం జరుగుతుందని సూచించారు. ఎస్సీ కులంలోని 59 కులాలలో మాల సామాజిక వర్గం ఏకతాటిగా లబ్ధి పొందడం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ భాగయ్య సురేష్, ఎం.సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయిలు వేతనాలు చెల్లించాలి

**నవతెలంగాణ-కామారెడ్డి**

బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ స్పందనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి.బాలరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించడం లేదని, 2 ఏరియర్స్ ఇవ్వాలని కమిషనర్ కు విన్నతి పత్రం అందజేశామన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో దాదాపు 30 సంవత్సరాలు పైగా సానిటేషన్, నీటి సరఫరా, ఎలక్ట్రిషన్ విభాగాలలో దాదాపు 380 మంది కార్మికులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నారన్నారు. గత అక్టోబర్ నెల నుండి డిసెంబర్ వరకు మూడు నెలల వేతనాలు పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్ లేదంటున్నారనీ, కార్మికులు అర్థాకలితో అలమటించిపోతున్నారన్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వీఎల్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ దశరథ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు రాజిరెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి రాజు, ఆర్ లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.





మున్సిపల్ కమిషనర్ స్పందనకు వినతి పత్రాన్ని అందజేసిన నాయకులు

## చెట్లు నరకడం
## నిషేధిత చట్టం అమలు ఎక్కడ..?



**నవతెలంగాణ-మద్నూర్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొక్కలు నాటి సంరక్షించాలని ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమానికి లక్షలాది రూపాయలు ఖర్చులు చేస్తున్నాయి. అవి పెరిగిన తర్వాత నరకడం నిషేధిత చట్టం అమల్లో ఉన్నప్పటికీ చెట్లు నరికిన అలాంటి వాటి పట్ల సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం కన్నెత్తి చూడడం లేదని మండల ప్రజల్లో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దగా కావాలంటే ఏళ్ల తరబడి ఎదురు చూడవలసి ఉంటుంది. కానీ పెద్ద పెద్ద చెట్లను నరకడం పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చెట్ల సంరక్షణ పట్ల చొరవ చూపడం లేదని ప్రజల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెట్లను నరకకుండా నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

## సోలార్ యూనిట్ ఏర్పాటుకు భూమి పరిశీలన

**నవతెలంగాణ-నిజాంసాగర్**

మండల కేంద్రంలో సోలార్ యూనిట్ ఏర్పాటుకు మండలంలోని ఆదర్శ పాఠశాల పక్కన గల ప్రభుత్వ భూమిని జిల్లా డిఆర్డిఓ అధికారి సురేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోలార్ యూనిట్ ఏర్పాటుకు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయడానికి ఐదు కిలోమీటర్ల దూరంలో అయిదు ఎకరాల భూమి అవసరం ఉన్నందున అట్టి భూమిని పరిశీలించినట్టు తెలిపారు. అనంతరం మండల సమైక్య సమావేశం మందిరంలో సీసీలకు ఏర్పాటు చేసిన మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. బ్యాంకు లింకేజీలో పురోగతి సాధించాలని ఆయన సీసీలకు సూచించారు. ఈనెల 15వ తారీకు వరకు 100 శాతం మహిళా సంఘాలకు డ్వాక రుణాలను ఇప్పియాలని ఆయన ఆదేశించారు. పూర్తి టార్గెట్ 36 కోట్ల 82 లక్షల గాను ఇప్పటివరకు మండలంలో 27 కోట్ల 60 లక్షలు అయిందని అయినా అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, ఆర్ ఐ సాయిబాబా, సర్వేయర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



భూమిని పరిశీలిస్తున్న అధికారులు

## సంకెళ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**నవతెలంగాణ-కామారెడ్డి**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మున్సిపాలిటీ ముందట ధర్నా శిబిరం వద్ద అందరూ సంకెళ్లు వేసుకొని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని మా సంకెళ్లతో బంధించారనీ, కావున తమ సంకెళ్లను తెంచి మమ్మల్ని అందరినీ రెగ్యులర్ చేయాలని నిరసన చేపట్టినట్టు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ తెగించి కొట్లాడితేనే విజయతీరాన్ని చేరుతామని, అందరు మనోధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల మహిళ సంఘం అధ్యక్షురాలు వాసంతి మాట్లాడుతూ మమ్మల్ని అందరినీ రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మెలో కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి,నాయకులు శ్రీధర్, రాములు, కాళిదాసు, శైలజ,సంతోష్ రెడ్డి, వనజ, మంగా, శ్రీవాణి, కళ్యాణ్, సంధ్య, లింగం, కృష్ణ, దినేష్, వీణ, లావణ్య 600 మంది సభ్యులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.



సంకెళ్లతో నిరసన చేపడుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు


సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్/ముప్కాల్**

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధినేత మానాల మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, ముప్కాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైడి రవి శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకులతో కవిత సమావేశం

**నవతెలంగాణ-బోధన్**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లోని తన నివాసంలో బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఆయేషా ఫాతిమా, గిర్దావర్ గంగారెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చిం చారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్ట డానికి ఎలా ముందుకు సాగాలని దానిపై కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించారు.

## ఆటోకు కారు ఢీకొని పలువురికి గాయాలు

**నవతెలంగాణ-బోధన్**

సాలూర మండలం జాడీజమాల్ పూర్ గ్రామానికి చెందిన వారు భవానిట్ గ్రామ సమీపంలోని లక్ష్మాపూర్‌లో చర్చిలో ప్రార్థనలు చేయడానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న సందర్భంగా ఆటో వెనకాల వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఆటోను వెనుక నుంచి ఢీకొందని రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడిపి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తాపడింది. అందులోని హృదయరాజు, పస్తెర్ రాణి, ఇవాంజిలన్, రెనిబెరోనికా, టోనిజాన్స్, ఆటో డ్రైవర్ బాబర్‌కు గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమయిన కారు డ్రైవర్‌పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## ఉస్మానియాలో పీజీ సీట్ సాధించిన మానస

**నవతెలంగాణ-ఆర్మూర్**



పట్టణానికి చెందిన విద్యావేత్త మానస గణేష్, పద్మ దంపతుల కుమార్తె అయిన క్యాసారం మానస పీజీ మెడికల్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజీ లో డెర్మటాలజీ విభాగానికి ఎంపికయ్యారు. గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన మానస తాను ఇష్ట పడిన ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఇష్టమైన విభాగంలో సీట్ సాధించడం పట్ల మానస తల్లిదండ్రులు గురువారం హర్షం వ్యక్తంచేశారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**నవతెలంగాణ-ఆర్మూర్**

పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ఫైర్ శాఖ అధికారులు గురువారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి వంట గ్యాస్ సిలిండర్ కు మంటలు అంటుకుంటే ఏ విధంగా ఆర్పాలో విద్యార్థులతో చేసి చూపించారు. పాటించాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు అందజేశారు. నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, జిల్లా జోన్ ఏజీఎం శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజని కుమారి, ఏవో నవీన్, స్టాఫ్ తదితరులు ఉన్నారు.

## డీసీపీని కలిసిన నాయకులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

ప్రముఖ నిర్మాత, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నిర్మిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ పర్మిషన్ కోసం గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్‌లో డీసీపీ బస్వారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఫంక్షన్‌కు భారీ బందోబస్తు చేయాలని కోరారు. డీసీపీని కలిసిన వారిలో శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్మల్ గోపి, రవీందర్ రెడ్డి నవీద్, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని నీలా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గ్రామ కార్యదర్శి సిహెచ్. సాయిలు నిర్వహించారు, మండల స్థాయి అధికారులు సర్వేను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో మండలంలో గ్రామ కార్యదర్శుల బృందంతో రెండు మూడు రోజుల్లో సర్వేను పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు

## పేదలకు పంచేందుకు దుప్పట్ల అందజేత

### సేవా దృక్పథాన్ని చాటుకున్న తహసిల్దార్, సిబ్బంది


కలెక్టర్‌కు దుప్పట్లు అందజేస్తున్న తహసీల్దార్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

తహసీల్దార్ ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి తలా కొంత డబ్బులు పోగుచేసి చలి తీవ్రతను తట్టుకునేందుకు సుమారు 33 దుప్పట్లను కొనుగోలు చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి జిల్లా సమీకృత కార్యాలయానికి వెళ్లారు. శాలువాలు, బొకేలు, పూలమాలతో కాకుండా కార్యాలయ సిబ్బంది అంతా కలిసి డబ్బులు పోగు చేసి కొనుగోలు చేసిన దుప్పట్లను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. కార్యాలయ సిబ్బంది అందరి సహకారంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు పంచడానికి తలాకొంత డబ్బులు వేసి దుప్పట్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని కలెక్టర్‌కు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీస్ కిష్టన్న విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతకు సన్మానం



దాతను సన్మానిస్తున్న పలువురు

**నవతెలంగాత-ఎడపల్లి**

మండలంలోని జానకంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల విజయగౌడ్ జాన్కంపేట్ గ్రామ శివారులోని అలీ సాగర్ చౌరస్తా వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కీర్తిశేషులు పోలీస్ కిష్టన్న విగ్రహం ఏర్పాటుకు దాతగా ముందుకు వచ్చిన తాళ్ల విజయ గౌడ్‌కు మండలం మధుర సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎడపల్లి మండల కమిటీ అధ్యక్షులు సున్నపు వడ్డెన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ముదిరాజ్,, కా ర్యదర్శి సున్నపు అశోక్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు పే సరి అంజనేయులు ముదిరాజ్, గుండా శ్రీనివాస్, ముదిరాజ్ అబ్బన్న ముదిరాజ్, సిర్పలింగం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ నిజామాబాద్

- ఆ ఘనత కవితక్కకే దక్కుతుంది
- మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

అభివృద్ధికి కేరాఫ్‌గా నిజామాబాద్‌ను నిలిపిన ఘనత ఎమ్మెల్సీ కవితకి దక్కుతుం దని మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరవాసుల అవసరాలను బట్టి సౌకర్యాలను కవిత కల్పించిందన్నారు. కల్వ కుంట్ల కవిత ఎంపీగా ఉన్న సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఎంపీగా ఉన్న సమయంలో నిజామాబాద్ అర్బన్‌కు రూ.100కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పించారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా రైల్వే లైన్ కోసం 2014-19 సంవత్సరాలలో 178 కిమీ లైన్ కోసం పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్ ప్రాజెక్ట్ లైన్ కోసం రూ.500 కోట్లు తీసుకువచ్చిందని అన్నారు. అదనంగా 85 కోట్లు ఎలక్ట్రిక్ లైన్ కోసం కేటాయించారని, అదేవిధంగా మన్మాడ్ టూ డోన్ ఎలక్ట్రిక్ లైన్ కోసం ప్రపోజల్ పెట్టారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 841 ట్యాంకులకు 348 కోట్ల (3 వందల 48 కోట్లు) బడ్జెట్‌తో లక్ష ఎకరాల స్థిరీకరణ జరిగిందని తెలిపారు.

269 కోట్ల బడ్జెట్‌తో 47 చెక్ డ్యామ్‌లు నిర్మించారని, 149 కోట్ల 2 లక్షల ఎకరాల ఆయకట్టును సిద్ధం చేసి నిజాంసాగర్ కెనాల్ ఆధునీకరణ పనులు చేపట్టారన్నారు. గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హనుమంతరెడ్డి లిఫ్ట్ పనులకు రూ.75 కోట్లు కేటాయించారని తెలిపారు. మునిపల్లి, ఫతేపూర్, చిట్టాపూర్, సుబ్బిరియాల్ తదితర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొత్తం రూ.149 కోట్లు వచ్చాయని, శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకానికి రూ.2వేల కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. వేల్పూర్ మండలం పడకల్ గ్రామంలో స్పైస్ పార్క్ ఏర్పాటుకు రూ.42 కోట్లు కేటాయించారని, ఐటీ ఏర్పాటుకు రూ.50కోట్లు కేటాయించి నిర్మించి అందులో ఉద్యోగాలు కూడ కల్పించారని చెప్పారు లెదర్ పార్క్ కోసం రూ.10 కోట్లు కేటాయించారని, రూ.109 కోట్లతో లక్కంపల్లి సెజ్ పార్క్‌ను నిర్మించారని, మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి లైన్ నిర్మాణానికి కవిత చొరవతో 63 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు.

నిజామాబాద్ నగరంలో గల రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కవిత చొరవతో రూ.21 కోట్లు కేటాయించారని, గత 10 సంవత్సరాల్లో నిజామాబాద్ నగరంలో గల రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, గ్రీన్ పార్కులు, రఘునాథ ఆలయం, చెరువు, ఐటి హబ్, వైకుంఠ ధామాలు, మున్సిపల్, తదితర అభివృద్ధికి రూ.100కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

ముఖ్యంగా సంవత్సరం క్రితమే బీఆర్ఎస్ ప్రభుత్వం నిజామాబాద్ నగరంలోగల 60 డివిజన్లకు గాను డివిజన్ కు రూ.కోటి చొప్పున మొత్తంగా రూ.60కోట్లు అభివృద్ధి కోసం కేటాయించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరం క్రితమే కేటాయించిన ఈ నిధులను రద్దు చేసి ఇపుడు మేమే నిధులను తీసుకువచ్చామంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. బుధవారం కాంగ్రెస్ నా యకులు కొందరు మీడియాతో కవిత ఎంపీగా ఉన్న సమ యంలో అభివృద్ధి జరుగలేదని మాట్లాడడాన్ని ఖండించారు.

## శబరిమలలో అన్నదానానికి ఇందూర్ అయ్యప్పల సహకారం


వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో శబరిమలలో నిర్వహించే అన్నదానానికి సంబంధించిన సామాగ్రి వాహనం నాందేవాడ ఛత్రపతి హనుమాన్ ఆలయం నుండి శబరికి బయలుదేరుతున్న వాహనాన్ని గురవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శబరిమల నిలకల్ ప్రాంతంలో ఈనెల 7 నుంచి 14 వరకు నిర్వహించే మహాఅన్నదాన కార్యక్రమానికి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో 101 క్వింటాళ్ల బియ్యం, పప్పుదినుసులు, నూనె, మొత్తం దాదాపు 9 లక్షల విలువైన వంట సామాగ్రి వాహనాన్ని శబరికి పంపించారు. కార్యక్రమంలో ప్రకాష్‌రెడ్డి, ఆగమయ్య గురుస్వామి, గంగరత్నం గురుస్వామి, రవిస్వామి, పార్శిరాజు స్వామి, శ్రీనివాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయొద్దు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

ఎస్సీ వర్గీకరణ అమలు చేయొద్దని నిజామాబాద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పులి జైపాల్ తెలిపారు. గురువారం మాలమహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పులి జైపాల్, మాల సంఘం నాయకులు కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ ఏక సభ్య కమిషన్ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ శమీమ్ అక్తర్‌కి ఎస్సీ రిజర్వేషన్‌లను వర్గీకరణ చేయవద్దని వర్గీకరణకు వ్యతిరేకమని తెలిపారు. కార్యక్రమంలో నీలగిరి రాజు, గైని మహేందర్, గైని దయసాగర్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరం

**నవతెలంగాణ-బోధన్ టౌన్**

బోధన్ డివిజన్‌లోని విద్యుత్ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ రవికుమార్ గురువారం ప్రారంభించారు. రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎస్ఈఈ ఆపరేషన్ ఆర్ రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రవికుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి మహత్తర కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానం అని ఇలాంటి కార్యక్రమాన్ని విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ సందర్భంగా 34వసారి రక్తదానం చేస్తున్న ఏఈ నాయిని కృష్ణను అభినందించారు. 65 మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు.


రక్తదానం చేస్తున్న నాయకులు

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి : ఎమ్మార్పీఎస్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. గురువారం ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీం అక్తర్‌కి కలెక్టరేట్‌లో నిజామాబాద్ జిల్లా ఎంఆర్పి ఎస్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణను అత్యంత తొందరగా 2011 జనాభా లెక్కల ప్రకారమే ఎవరి జనాభా ఎంతో వారి వాటాగా వర్గీకరించాలని తెలిపారు. ఇందులో 2000-2004 మధ్యలో ఏబిసిడి వర్గీకరణ రావడం ద్వారా మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఎన్నో అవకాశాలు విద్యా ఉద్యోగ రంగాల్లో రావడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్పి నాయకులు, ఎంఎస్ఎఫ్ నాయకులు, ఎంఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గుత్తే దారుల నిర్లక్ష్యం

- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

**నవతెలంగాణ-ఎడపల్లి**

గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికారుల పట్టించుకోని ధోరణి కారణంగా గత నెల రోజులుగా రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాల్సిన ఆర్అండ్‌బి అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో రెండుగామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని బ్రాహ్మణపల్లి, జైతాపూర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. గతంలో ఇరువైపులా 12 పైపులు వేయాల్సి ఉండగా ప్రస్తుతం దానిని కుదించి ఆరు పైపులకు మార్చారు. దీనితో కల్వర్టు దగ్గర ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగాయి. గ్రామస్తులు కల్వర్టును విస్తరించాలని అదనంగా పైపులు వేయాలని ఆర్అండ్‌బి అధికారులను కోరినప్పటికీ పట్టించుకోకపోవడంతో బ్రాహ్మణపల్లి గ్రామస్తులు పనులను నిలిపివేశారు. నెల రోజులు కావస్తున్నప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో ప్రతిరోజు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి పైప్లైన్లు, స్మశాన వాటిక కల్వర్టుకు అవల ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని అసంపూర్తి పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వెడల్పు పొడిగించాలి

- ఎన్ఎస్‌యుఐ
- తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన నాయకులు

**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వెడల్పు పొడిగించాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు అన్నారు. గురువారం భీంగల్ మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణ, తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 12 ఫీట్ల సీసీ రోడ్డు మంజూరు చేసిందన్నారు. కళాశాల వెనకాల ఐఐటి, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి మందిరాలు కూడా ఉండడంతో రవాణాకు 12 ఫీట్ల రోడ్డు సరిపోలేక ఉత్సవాల సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిబంధనల ప్రకారం ఎలాగైతే 30 ఫీట్ల రోడ్డు ఉంటుందో దాని ప్రకారమే ఈ రోడ్డుని కూడా అదే నిబంధన ప్రకారం వెడల్పు చెయ్యాలని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు ఈశ్వర్, రిశ్వంత్, వికాస్, హరీష్, విజయ్, శశి, కైఫ్, ఇబ్రహీం, అభినవ్, రోమన్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలతోనే నూతన ఆవిష్కరణలు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ అందుకున్న సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.గంగాధర్‌ను పాఠశాలలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ.. పరిశోధనలతోనే అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతాయని అన్నారు. పరిశోధనలు ముందు తరాలకు తోవలు చూపుతాయని తెలిపారు. తెలంగాణలో స్మృతి కవిత్వం సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న ఎస్. గంగాధర్ తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని అభినందించారు. ఆయన భవిష్యత్తులో విద్యార్థులను పరిశోధన వైపు దృష్టి సారించే విధంగా తీర్చిదిద్దుతారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, రాధాకృష్ణ, డి గోపాల్, జావిద్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, సుజాత, స్వరూప, అనిత, లలిత, శ్రీలత, పాల్గొన్నారు.


సన్మానించిన పలువురు

## డ్రంకన్ డ్రైవ్‌లో 26 మందికి జరిమాన

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందికి నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం 26 మందిని రెండో క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ 41 వేల జరిమానాను విధించినట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు.

## ప్లాట్లు ఆక్రమించుకున్నారు

- సబ్ కలెక్టర్‌కు బాధితుల వినతి


మాట్లాడుతున్న పలువురు

**నవతెలంగాణ-బోధన్ టౌన్**

బోధన్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్ళు కోల్పోయిన వారికి కేటాయించిన ప్లాట్లు ఆక్రమణకు గురి అయ్యాయని బాధితులు గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందజేశారు. పదిహేను ఏళ్ల క్రితం బోధన్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పాత బస్టాండ్ నుంచి పోస్టాఫీసు బైపాస్ వరకు 125మందికి పైగా ఇళ్ల ను కోల్పోయారు. ఆ సమయంలో మంత్రిగా ఉన్న సుదర్శన్ రెడ్డి వీరికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. వీరికి పట్టణంలోని పాండు ఫారం వద్ద ఇళ్ల స్థలాలను కేటాయించారని, ప్రభుత్వం మారడంతో కొందరు రెవెన్యూ అధికారులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కుమ్మక్కై వారి ప్లాట్లను మరొకరికి కేటాయించారని అన్నారు. సర్వే నెంబర్లను ప్లాట్ల నెంబర్లను పూర్తిగా మార్చి వేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ ప్లాట్లు తమకే కేటాయించాలని సబ్ కలెక్టర్ ను కోరారు.

## మోకాళ్లపై కూర్చుని సివిల్ సప్లై కార్మికుల నిరసన



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కార్మికులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్ల సమ్మె రెండవ రోజులో భాగంగా గురువారం నిజామాబాద్ మండల పాయింట్ ముందు మోకాళ్ళపై కూర్చొని కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా నిత్యం రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు బియ్యం పంపిణీ చేస్తూ ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి పని చేస్తున్న హమాలీలు, స్వీపర్లు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. రేట్లు పెరగడానికి 13 నెలలు అవుతున్న యూనియన్ ద్వారా పోరాడి రేట్లు పెంచుకున్న జీవో ఇవ్వటంలో నిర్లక్ష్యం చేయటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం గత అక్టోబర్ నెలలో యూనియన్ నాయకత్వం, కమిషనర్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి సంబంధించిన జీవోను విడుదల చేసి కార్మికులకు రావలసిన బకాయి వేతనాలను జనవరి 2024 నుండి అమలు చేయాలని, పది లక్షల ఆరోగ్య భీమా సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండవ రోజు సమ్మెకు జిల్లా కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమాన్లు, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు భానుచందర్‌లో మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, నాయకులు కైసర్, నాగరాజ్ జావీద్ రాజు వాజిద్ చంద్రమ్మ సాయిలు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

## జాతీయ భారత సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రముఖ సామాజిక సేవకులు పట్వారీ తులసికి జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న సందర్భంగా వారిని ప్రవాస భారతీయులు సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహ నాయుడు గురువారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటపాటి మాట్లాడుతూ.. పట్వారీ తులసి సేవలు నేటి యువతరానికి స్ఫూర్తి దాయకం అని, వీరి సేవలకు జాతీయ స్థాయిలో పురస్కారం రావడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో దక్షిణ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## జస్టిస్ షమీమ్ అక్తర్‌కు సన్మానం



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఎస్‌సి వర్గీకరణ విచారణ కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూలు జగన్ మోహన్ గౌడ్, బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్ ప్రభుత్వ అతిథి గృహంలో కలిసి పూలమాలలు వేసి సన్మానించారు. గతంలో జిల్లాజడ్జిగా పనిచేసిన జ్ఞాపకాలను జస్టిస్ శమీమ్ అక్తర్ గుర్తుచేసుకున్నారు.

# జిజిహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలి

- పీవైఎల్, పీఓడబ్ల్యు డీఎంహెచ్‌వోకు వినతి
- పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలి
- ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ హాస్పిటల్స్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని పివైఎల్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తంచ చేశారు. అనంతరం నిజామబాద్ డీఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు సాయిబాబ మాట్లాడుతూ.. నిజామబాద్ జిల్లా వ్యాప్తంగా పగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సర్వే నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా తెలుసుకున్న ప్రజల సమస్యలను డీఎంహెచ్‌వో తెలిపామన్నారు. నిజామబాద్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయం లేదన్నారు. పేషెంట్లకు పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదని, అందులో కూడా అవినీతి జరిగిందని చాలాసార్లు తెలిపిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. కోట్ల రూపాయలతో ఖర్చుపెట్టిన భవనం శిథిలావస్థకు చేరుతుందన్నారు. మూత్రశాలల శుభ్రంగా లేవని, సరిపడ వీల్ చైర్లు ఉండకపోవడంతో గంటల తరబడి పేషెంట్లు నిలబడి అవస్థలు పడతున్నారన్నారు. ప్రైవేటు హాస్పిటల్‌కి సంబంధించిన డాక్టర్లు ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉద్యోగాలు చేయడం, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించకుండా పేషంట్లను తమ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే విధంగా చేయడం బాధాకరమన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించకుండా ఇష్టారీతిన ఉండడం దుర్మార్గమన్నారు. ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రి పైన ఉన్న నమ్మకం ప్రభుత్వ ఆసుపత్రుల మీద ఉండకపోవడానికి ఈ కారణాలని తెలిపారు. ప్రతి టెండర్లలో అవినీతి అక్రమాలు జరిగినాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. పేషంట్లకు సరిపడా ఎక్స్‌రే, సిటీస్కాన్, ఎంఆర్ఐ స్కాన్ లాంటి అధునాతన పరికరాలు లేకపోవడం బాధాకరమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడం స్కావెంజర్, కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. బోధన్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ డాక్టర్ లేరని, సరైన మందులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిజిహెచ్ ప్రతివార్డులో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. శుభ్రమైన మూత్రశాలల సదుపాయం అందించాలని, పేషెంట్ల సంఖ్యకు తగ్గట్టు మౌలిక సదుపాయాలు, కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పేషెంట్లకు నాణ్యమైన, పౌష్టికమైన భోజనాన్ని అందించాలన్నారు. రెగ్యులర్ డాక్టర్లను నియమించి, డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంచి, ఎంఆర్ఐ, స్కానింగ్, ఎక్స్‌రే, అధునాతన పరికరాల సదుపాయం కల్పించాలన్నారు. మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలీటీ కోర్సులు ప్రవేశ పెట్టి, జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యాలు(గుండె, మూత్రపిండాలు, గ్యాస్ట్రో, న్యూరో తదితర సౌకర్యాలు) కల్పించాలని డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ కాలనీ ప్రాథమిక ఆసుపత్రి భవనం శిథిలావస్థలో ఉందని, ముదక్‌పల్లి ప్రాథమిక ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలన్నారు.

డిచ్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ రూమ్‌లు కావాలన్నారు. బోధన్‌లో ఆర్థోపెడిక్ డాక్టర్లు కావాలని, రెగ్యులర్ డాక్టర్లు, స్టాఫ్‌ను నియమించాలని, అందుబాటులో మందులను ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు లలిత, అంబిక, వర్షిని, విజయ, తదితరులు పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండలంలోని దేగాం గ్రామంలో గ్రామ నీటి కాలువలో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు పడి ఒకరు మృతి చెందినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ గురువారం తెలిపారు. ఆరు నెలల క్రితం బతుకుదెరువురీత్యా దేగాం గ్రామానికి వలస వచ్చిన కేశవ్ గంగాధర్ (29) శివారులో గల నీటి కాలువలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఉచితంగా మందులు అందజేస్తాం

- లెప్రసీ బాధితులకు భరోసా
- లెప్రసీ సర్వే రికార్డులు పరిశీలించిన అధికారులు



రోగి కుటుంబీకులతో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

లెప్రసీ నియంత్రణ జిల్లా ఇంచార్జ్ అధికారి డాక్టర్ భార్గవి, జిల్లా టీబీ కోఆర్డినేటర్ రవి గౌడ్ గురువారం మండలంలో సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ సర్వేకు సంబంధించిన రికార్డులు, టీబీ ప్రోగ్రాం రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వీరన్న గుట్ట గ్రామంలో లెప్రసీ సర్వే రికార్డుల ప్రకారం వారి ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. రోగాల బారిన పడిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఉచిత మందులను అందజేస్తుందని, భయపడవలసిన అవసరం లేదని వారు కుటుంబీకులకు భరోసా ఇచ్చారు. వారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ సైస్త్రాపిర్దోస్, ఆరోగ్య విస్తరణ అధకారి కరిపే రవీందర్, ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్లు కవిత, స్రవంతి తదితరులు ఉన్నారు.

## కాలంతో కలిసి నడుద్దాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



జిల్లా జడ్జీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

భూతకాలాన్ని ,వర్తమాన కాలంతో సరిచూసుకుని భవిష్యత్ కాలంతో కలిసి నడవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, కార్యదర్శి సురేష్ డొన్‌పాల్, కోశాధికారి దీపక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బార్ అండ్ బెంచ్ మధ్య తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు నూతన సంవత్సరాదితో పయనిద్దామని ఆమె అన్నారు. బార్ అండ్ బెంచ్ నెలకొల్పిన సంప్రదాయాలను కొనసాగిస్తామని బార్ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు.

**న్యాయవాది రాజ్ వీర్ మృతికి నివాళి..**

ఆర్మూర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది రాజ్ వీర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తు బార్ తీర్మానం చేసినట్లు అధ్యక్షుడు జగన్మోహన్ తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళిగా ఘటించారు.

## మోకన్ పల్లి సొసైటీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని మోకన్ పల్లి సొసైటీ ఏర్పాటుకు డిసిఒ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణకు బినోల సొసైటీ పాలకవర్గం గురువారం జిల్లా కేంద్రంలో హాజరయ్యారు. గతంలో మోకన్ పల్లి సహకార సంఘాన్ని బినోల ప్రాథమిక వ్యవసాయ సంఘంలో విలీనం చేయడంతో యధావిధిగా వేరు చేయాలని గతంలో పాలకవర్గం తీర్మానం చేయడంతో జిల్లా సహకార అధికారి సంఘ ఆర్థిక వివరాలు సంఘ సభ్యుల వివరాలు ఆర్థిక పరిపుష్టిపై, సంఘ స్థితిగతుల నివేదికను అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మగ్గరి హన్మాన్లు, ఉపాధ్యక్షులు ఖాజా మొహినోద్దీన్, పాలకవర్గ సభ్యులు విజయ్, అంజాగౌడ్, గంగాధర్, బాలచందర్, రమణారావు, నవీన్ రావ్, బేగరీ గంగాధర్, సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నివేదిక అందజేత

## సీనియర్ సిటిజన్స్ అండ్ పెన్షనర్స్ భవనం కోసం సబ్ కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్స్

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, వయోభారం కారణంగా ఆరోగ్యం, రవాణా, సామాజిక, కుటుంబం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పోతంగల్ మండలం సీనియర్ సిటిజన్స్ అండ్ పెన్షనర్స్ అన్నారు. పోతంగల్ బస్టాండ్ సమీపంలో నిరుపయోగంగా ప్రభుత్వ భవనం (పంచాయతీరాజ్ శాఖ) ఉంది. అది కూలిపోవడానికి వచ్చిన భవనం కేటాయిస్తే రిపేరు చేసి సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉద్యోగులకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆభవనంలో సమస్యలను కూడా చర్చించి పరిష్కరించుకోవచ్చు అనే ఉద్దేశంతో పెన్షనర్స్ గురువారం సబ్ కలెక్టర్ వికాస్‌మహతోకు వినతిపత్రం అందజేశారు. సంహరించిన బోధన్, నిజామాబాద్ యూనియన్ వారికి మండల సీనియర్ సిటిజన్స్ అండ్ పెన్షనర్స్ ధన్యవాదాలు తెలిపారు.

## రాత్రి చీకటి... పగలు వెలుగు

- పట్టింపులేని సెంట్రల్ లైటింగ్ నిర్వహణ



రాత్రివేళ చీకటి



పగలు వెలుగుతుఉన్న లైట్లు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ఫోర్ లైన్ రోడ్డు సెంటర్ లైటింగ్ నిర్వహణ గత నెల నుంచి గాడి తప్పుతుంది. దీంతో వాహనదారులు, ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటు న్నారు. ఆటోమేటిక్ సిస్టం టైమర్ ద్వారా చీకటి పడగానే వెలిగే ఈ సెంటర్ లైటింగ్ ఎల్ఈడి బల్బులు నెలలో రోజుల నుంచి ఎప్పుడు వెలుగుతాయో, ఎప్పుడు వెలగవో తెలియని పరిస్థితి. రాత్రి చీకటిలో వెలగక, పగటివేళ వెలుగు తున్నాయి.. ఇలా గత నెల రోజుల నుంచి జరుగుతుందని స్థానికులు, వ్యాపారస్తులు వాపోతున్నారు. రాత్రి ప్రయాణించే వాహనదారులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సెంట్రల్ లైటింగ్ నిర్వహణ ప్రస్తుతం ఆర్ అండ్‌బి శాఖ అధికారులు నిర్వహిస్తున్నారని సమాచారం. అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## సంక్షేమ పథకాలు, సామాజిక స్థితిగతులపై ఆరా

- ఎస్సి కాలనీలో పర్యటించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో సమస్యలపై రిటైర్డ్ హైకోర్టు జడ్జి, ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ గురువారం ఆరా తీశారు. షమీమ్ అక్తర్, ఎస్సి ఉప వర్గీకరణపై అధ్యయనం కోసం విచ్చేసిన సందర్భంలో గురువారం మండల కేంద్రంలో పర్యటించారు. అనంతరం వారు ఉన్నత విద్య కోసం ఓవర్సీస్ పథకం ద్వారా ఎవరైనా లబ్ధిపొందరా.. అని ఆరాతీశారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు, ఆర్థిక, సామాజిక స్థితిగతులపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అదనపు సంచాలకులు శ్రీధర్, ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్, డీఎస్సీడీవో నిర్మల, మండల అధికారులు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న జస్టిస్ షమీమ్ అక్తర్

## టీఎస్‌యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో



క్యాలెంబర్ ఆవిష్కరిస్తున్న డీఈవో, యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్‌యూటీఎఫ్) 2025 డైరీ, క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం నూతన సంవత్సరంలో అందరం కలిసి మరింత కృషి చేద్దామన్నారు. జిల్లా కమిటీ పక్షాన డిఇఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్, జిల్లా అధ్యక్షులు ఓ. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్. మల్లేష్, జిల్లా కోశాధికారి ఎన్. రాజారామ్, జిల్లా కార్యదర్శులు, సాయన్న, ఆనందం, బాబులు, సోన్ పేట్ గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, శంకర్, లింగన్న, శ్యామ్ రావు, కపిల్ దేవ్, ప్రేమ్ లాల్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు, కవితను కలిసిన బిగాల



నవతెలంగాణ-కంఠేశ్వర్

మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను నూతన సంవత్సర సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధితునికి నష్టపరిహారం తక్షణం అందించాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ఇటీవల పల్లికొండ చిన్న నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టానికి గురి అయిందని తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బాల్కొండ ఎమ్మార్వోను ఫోన్లో సంప్రదించి బాధితునికి ప్రభుత్వం నుంచి అందే నష్టపరిహారం తక్షణమే అందించే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాధితునికి ఇంటి కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రతినిధులు

## విద్యుత్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ ప్రతినిధులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ 621/14 అసోసియేషన్ తరఫున గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఈ రాజేశ్వర్ రావు, ఏడీఈ కిరణ్, ఏఏఓ మోహన్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా అవగాహన పెంపొందించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

